# గెలుపే లక్ష్యంగా శ్రమించాలి

- బోథ్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి మాజీ ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ నగేశ్, జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్, నవంబర్ 2 : బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించాలని ఎన్నికల ఇన్‌చార్జి మాజీ ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీ నగేశ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గ్రామాల్లో గడపగడపకూ తిరుగుతూ పదేళ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి చూపించి ప్రతిపక్షాలను ఎక్కడికక్కడే నిలదీయండి అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆభ్యర్థి జాదవ్ అనిల్ మాట్లాడుతూ ప్రతి పక్షాలు ఆచరణకు సాధ్యం కాని మాటలు చెప్పడమే కానీ చేసేదేమిలేదన్నారు. బోథ్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే అభివృద్ధికి పునాదులని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు అందాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. నియోజకవర్గ కార్యకర్తలంతా కలిసికట్టుగా పని చేయాలని కోరారు. అనంతరం దేగామ గ్రామంలోని 20మంది యువకులను ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ మేకల వెంకన్న, పిప్పిరి ఎంపీటీసీ మురళీధర్, జతర్ల ఎంపీటీసీ ఈశ్వర్, మాజీ సర్పంచ్ సాయన్న, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నానం రమణ, గణేశ్, చిల్కూరి భూమయ్య, చట్ల ఉత్తమ్, చట్ల గజ్జయ్య, కొత్త శంకర్, చట్ల వినిల్, సూది నందు, సూది వినాయక్, బొడ్డు భోజన్న, రమణ, బొడ్డు శ్రీనివాస్, శేఖర్, మధుకర్, విలాస్, యోగి, జానార్దన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్‌వేర్ షాపులో అగ్నిప్రమాదం

ఇచ్చోడ, నవంబర్ 2: మండల కేంద్రంలో గురువారం ఉదయం ప్రమాదశాత్తు ఫుట్‌వేర్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బజార్‌హత్నూర్ రోడ్డుపై ఉన్న డైమాండ్ కాంప్లెక్స్‌లో యునిక్ షూ మార్ట్ చప్పుల షాపులో పొగలు రావడంతో స్థానికులు ఫుట్ వేర్ షాపు యజమాని అవినాస్, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక అధికారి రామారావ్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను ఆర్పివేశారు. ఫుట్ వేర్ షాపు యజమానికి సుమారు రూ.15 లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదం విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో సంభవించినట్లు అవినాశ్ అనుమానిస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భీంపూర్, నవంబర్ 2 : భీంపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కుమ్ర రమేశ్ (31) బుధవారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సోయం బాపురావు ర్యాలీకి హాజరయ్యేందుకు బైక్‌పై మరొకరితో కలిసి వెళ్తున్నాడు. ఈ క్రమంలో జామిడి – కప్పర్ల ఎక్స్‌రోడ్డు నడుమ బైక్ అదుపుతప్పి కింద పడిపోయారు. తీవ్ర గాయాలైన వీరిని స్థానికులు వెంటనే రిమ్స్‌లో చేర్చారు. రమేశ్ చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. అతనికి భార్య, తల్లి ఉన్నారు.

## బాధిత రైతులకు పరిహారం అందజేత

భీంపూర్, నవంబర్ 2: భీంపూర్ మండలంలోని పెన్‌గంగ పరీవాహక సరిహద్దు అటవీ ప్రాంతాల్లో ఇటీవల కాలంలో పెద్దపులి సంచారం ఉన్న విషయం తెలిసిందే. పులి పంజాకు పశువులు మృత్యువాత పడిన సందర్భాల్లో ప్రభుత్వం వాటి తాలుకా పరిహారాలను అందజేస్తున్నది. అందులో భాగంగానే డీఎఫ్‌వో ప్రశాంత్ బాజీరావ్ పాటిల్ ఆదేశాలతో గురువారం పిప్పల్‌కోటికి చెందిన గొంటిముక్కుల గోపాల్‌కు రూ.25,000, తాంసి(కే) కు చెందిన భూషి రమేశ్‌కు రూ.25,000, అదే గ్రామానికి చెందిన తొనుపు స్వామికి రూ.12 000 ల డీడీలను ఎఫ్ఆర్వో గులాబ్, ఎఫ్ఎస్‌వో అహ్మద్‌ఖాన్ అందజేశారు. వారి వెంట అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

## కలప పట్టివేత

ఇచ్చోడ, నవంబర్ 2: సిరికొండలోని వడ్రంగి ఇంట్లో సిరిచెల్మ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్‌వో) గణేశ్ ఆదేశాల మేరకు సిరికొండ డిప్యూటీ ఫారెస్ట్ అధికారి గీరయ్య ఆధ్వర్యంలో బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఇంట్లో నిల్వ ఉంచిన కలప స్వాధీనం చేసుకున్నారు. కలప విలువ రూ.50 వేలు ఉంటుందని తెలిపారు. ఈ దాడిలో ఎఫ్‌బీవో ఈశ్వర్, సందీప్, ప్రవళిక, బేస్ క్యాంపు సిబ్బంది నాగు, శ్రీనివాస్, మారుతి, జంగు పాల్గొన్నారు.



బోథ్: ధన్నూర్(బీ) గ్రామంలో ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ సంధ్యారాణి



ఇచ్చోడ : రాంజీగూడలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

- బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల విస్తృత ప్రచారం

బోథ్, నవంబర్ 2 : బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి కోరారు. గురువారం మండలంలోని ధన్నూర్(బీ) గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, సర్పంచ్ గంగాధర్, నల్లాల రవీందర్, వెంకటరమణ, రమణాగౌడ్, రఫి, రఫిక్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

### పని తీరును చూసి బీఆర్ఎస్‌ను గెలిపించండి

బోథ్, నవంబర్ 2 : తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పని తీరును చేసి గెలిపించాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ కోరారు. బోథ్‌లోని సాయినగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కే ప్రశాంత్, బీ శ్రీనివాస్, మహిపాల్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

### కౌఠ (బీ)లో పార్టీ కార్యాలయం ప్రారంభం...

కౌఠ(బీ) గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో గంగాధర్, రమణారెడ్డి, నగేశ్‌రెడ్డి, బాపురెడ్డి, మరళీమనోహర్‌రెడ్డి, డాక్టర్ స్వామి, గాజుల సురేందర్, రాజేశ్వర్, శంకర్ పాల్గొన్నారు.

### ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో...

ఇచ్చోడ(సిరికొండ), నవంబర్ 2 : సిరికొండ మండలంలోని కుంటగూడ, పాలవాగు, రాంజీగూడ, ఇచ్చోడ మండలంలోని గాంధీనగర్, గిరిజన గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రోహిదాస్, సూర్యకాంత్, బీఆర్ఎస్ నాయకులు లతీఫ్, అజ్గర్, రాజన్న, రాజు, నారాయణ, మసూద్, పెంటన్న, సూర్యకాంత్, ఆదివాసీ గూడ పటేళ్లు గణేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

నేరడిగొండ, నవంబర్ 2 : కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మి మోసపోవద్దని బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. గురువారం మండలంలోని సావర్‌గాం, బుగ్గారం(బీ), బుగ్గారం(కే), పట్‌పడితండా, కుంటాల(కే) గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యారెంటీ పథకాలు అంటున్న కాంగ్రెస్‌కే రాష్ట్రంలో గ్యారెంటీ, వారంటీ లేదని ఎద్దేవా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అనేకసార్లు అధికారం చేపట్టిందని, తెలంగాణ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్‌తో రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ ఫలాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎలేటి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు గాదె శంకర్, సయ్యద్ జహీర్, సర్పంచ్ విశాల్ కుమార్, చంద్రశేఖర్ యాదవ్, ఉప్పు పోశెట్టి, కమలాకర్ రెడ్డి, మదన్‌సింగ్, జనార్దన్, రాజేశ్వర్, సురేందర్, సుజిల్, తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండ : బుగ్గారంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోథ్: బీడీ పింఛన్ ఇస్తున్నాం..కారుకే ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

### బజార్‌హత్నూర్ మండలంలో..

బజార్‌హత్నూర్, నవంబర్ 2 : మండలంలోని బలాన్‌పూర్, రాంపూర్, బజార్‌హత్నూర్ గ్రామాల్లో సర్పంచ్‌ల ఆద్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎడ్ల బండిపై తిరుగుతూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చట్ల గజ్జయ్య, సాయన్న, అజయ్, జనార్దన్, శేఖర్, మధుకర్, పవన్, ఉపేందర్, దన్గరి రాములు, నాగోరావ్, ప్రసన్నరావ్ పాల్గొన్నారు.

భీంపూర్, నవంబర్ 2 : మండలంలోని అర్లి(టీ), ఇందూర్‌పల్లి గ్రామాల్లో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, సర్పంచ్‌లు, నాయకులు ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి జాదవ్ అనిల్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి ప్రతినిధి అనిల్, సర్పంచ్‌లు దాదారావ్, గొల్లి రమాబాయి, నిమ్మ వేణుయాదవ్, బక్కి లలిత , రేష్మా, కరీం, బాదర్, లింబాజీ, కృష్ణ, నాయకులు గొల్లి లస్మన్న, నరేందర్‌యాదవ్, జహూర్ అహ్మద్, సంజీవ్‌రెడ్డి , షేక్ అఫ్రోజ్, నితిన్, ఎం కల్చాప్‌యాదవ్, కుడిమెత సంతోష్, బక్కి కపిల్, రాకేశ్, ఉల్లాస్ దేశ్‌ముఖ్, గంగన్న పాల్గొన్నారు.

### కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేద్దాం

తాంసి, నవంబర్ 2 : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి బంగారు తెలంగాణ చేయాలని చూస్తున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ అరుణ్‌కుమార్ కోరారు. గురువారం పాలోడి, వడ్డాడి గ్రామాల్లో ఎంపీపీ మంజులా శ్రీధర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, సర్పంచ్‌లు సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అండె అశోక్, అలాలి జ్యోతి నర్సింగ్, బొల్లి సౌందర్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, నారాయణ, లింగారెడ్డి, అరుణ్‌కుమార్, రజినీకాంత్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ గోవర్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు దయానంద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్: ఎడ్ల బండిపై ప్రచారం చేస్తున్న నాయకులు



తాంసి: పాలోడి గ్రామంలో ప్రచారం చేస్తున్న కన్వీనర్ అరుణ్‌కుమార్, ఎంపీపీ మంజులాశ్రీధర్ రెడ్డి